గాడి తప్పిన సర్కారు బడి

ఓపెన్ స్లాబ్ కింద చదువుకుంటున్న విద్యార్థులు

గతంలో నాణ్యమైన విద్యాబోధనతో ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం ఏడాదికేడాది పెరుగుతూ వచ్చింది. 2018-19లో 383 మంది విద్యార్థులుండగా నేడు 455కి చేరుకుని జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో కొత్త ఉపాధ్యాయులు రాలేదు. అదనపు తరగతి గదుల నిర్మాణం ఆగిపోయి ఓపెన్ స్లాబ్ కింద కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటీవలే అటెండర్ నర్సయ్య రిటైర్డ్ కాగా పారిశుధ్యం ఇబ్బందిగా మారడంతో టీచర్లే తలా కొంత పోగు చేసుకుని తాత్కాలిక అటెండర్‌ను నియమించుకున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించి, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-ఎల్లారెడ్డిపేట, జూలై 11

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

వేములవాడ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేస్తున్న యువ ఫౌండేషన్ సభ్యులు

వేములవాడ రూరల్, జూలై 11: రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందరభంగా శేషాద్రినిరెడ్డి మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రాణం ఎంతో విలువైనది అని మన మీద మన కుటుంబసభ్యులు ఆధారపడి ఉంటారని, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అనంతరం గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

ఏఎస్పీని కలిసిన ఫౌండేషన్ సభ్యులు

వేములవాడ, జూలై 11: వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డిని యువ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిసెల రాజశేఖర్ గౌడ్ యువ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో యువ ఫౌండేషన్ సభ్యులు పద్మ, స్వాతి, లావణ్య, వినయ్, సాయికృష్ణ, రామ్ కుమార్, మహేశ్, సంతోష్, రాకేశ్ తదితరులున్నారు.

జగిత్యాల: పట్టణంలో జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర

జగిత్యాల, జూలై 11: జిల్లా కేంద్రంలో గురువారం జగన్నాథ స్వామి రథయాత్ర వైభవంగా నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథ స్వామి రథాన్ని భక్తులతో కలిసి లాగుతూ ముందుకు సాగారు. వేడుకల్లో జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 11: రేచపల్లిలోని జగన్నాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి రథయాత్ర వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రథంలో జగన్నాథ స్వామి వారిని ఉంచి నీలాచల కొండ నుంచి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ఎస్ఐ దత్తాద్రి దర్శించుకుని, ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ సభ్యుడు మేడిపల్లి మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడమల జయ-లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ భుక్యా లావణ్య-రాథోడ్, మాజీ ఉప సర్పంచ్ రాచకొండ రాజేశం, నాయకులు ఎండీ ఇబ్రహీం, ఎడమల లక్ష్మారెడ్డి, కొండ్ర రాంచందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సాతాల్ల రమేశ్, తిరుపతి, బేర మహేశ్, యాసాల మల్లికార్జున్, బైరవేని మహేశ్, వెంకన్న, తిరుపతి, జగన్, రమేశ్, రాజు, సురేశ్, రాజన్న, మధు, తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా
- ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 11 : ఇంటింటా ఇన్నోవేటర్‌లో అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలకు ప్రోత్సహిస్తామని, ఔత్సాహికులు ముందుకు వచ్చి తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఈ మేరకు గురువారం ఐడీవోసీ కార్యాలయంలోని తన చాంబర్లో ఇంటింటా ఇన్నోవేషన్-2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు తమ ఆవిష్కరణలతో ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహిక విద్యార్థులకు ఇది చక్కటి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయరంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించి ఆరు వాక్యాలు, రెండు నిమిషాల నిడివి గల వీడియో, నాలుగు ఫొటోలు, పేరు, ఫోన్ నెంబర్, తదితర వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇన్నోవేటర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి ఆగస్ట్ 3 చివరి తేదీ అని, వచ్చిన దరఖాస్తుల నుంచి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ఐదు ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీపీఆర్వో వంగరి శ్రీధర్, డీఆర్డీవో శేషాద్రి, డీఈవో రమేశ్ కుమార్, ఈడీఎం శ్రీనివాస్, జిల్లా కోఆర్డి నేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం
- న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

వేములవాడ : కోర్టు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు, గాంధీ చౌక్ : కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

వేములవాడ, జూలై 11: సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం అన్నారు. న్యాయవాది రవి కుమార్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ వేములవాడ కోర్టు విధులను గురువారం బహిష్కరించి, కోర్టు ఎదుట న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ, సిద్దిపేట న్యాయస్థానంలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది రవి కుమార్ ఓ కేసు విషయమై కక్షిదారి తరపున మాట్లాడడానికి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఉమారెడ్డి న్యాయవాదిపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన ఏఎస్ఐని సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణరెడ్డి, పెంట రాజు, కిషోర్ రావు, మాదాసు దేవయ్య, రేగుల రాజకుమార్, గుజ్జె మనోహర్, నాగుల సంపత్, తాహేర్ పాషా పరశురాములు, కనికరపు శ్రీనివాస్, అనిల్ కుమార్, అజయ్, నాగేందర్, అన్నపూర్ణ తదితరులున్నారు.

గాంధీ చౌక్, జూలై 11 : సిద్దిపేటలో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా సిరిసిల్ల న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ, క్లయింట్ బెయిల్ కోసం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన న్యాయవాది రవీందర్‌పై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటి, కార్యదర్శి నాగరాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కిషన్, విష్ణు, పుష్పలత, ధర్మేందర్, లక్ష్మణ్, గోవర్ధన్, అశ్విన్, శేఖర్, రాజయ్య, మహేందర్, శ్రీధర్, పూర్ణచందర్ ఉన్నారు.

వేములవాడ: తెలంగాణ చౌక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

ప్రజాపాలన అంటే దాడులు చేయడమేనా..!

- ఉస్మానియా యూనివర్సిటీలో దాడిపై ఖండన
- వేములవాడ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

వేములవాడ, జూలై 11: ప్రజా పాలన అంటే దాడులు చేయడమేనా అని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగ యువతకు మద్దతుగా నిరసన చేపడుతున్న విద్యార్థి సంఘాల నిరసన కార్యక్రమ కవరేజికి వెళ్లిన జర్నలిస్టుపై పోలీసుల దాడికి నిరసనగా గురువారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో అఖిలపక్షం నాయకులు, జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ రజితకు వినతి పత్రం అందజేసి, మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేసే జర్నలిస్టుల పైన దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. జర్నలిస్టు, విద్యార్థి నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్రగోల వెంకటేశం, బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, నాయకులు అంజాద్ పాషా, జర్నలిస్టు సంఘాల నాయకులున్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

సిరిసిల్ల రూరల్, జూలై 11: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని గొర్రెల షెడ్డుపై కుక్కలు దాడి చేశాయి. గురువారం తెల్లవారుజామున సిద్ది కనకయ్య గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా, 20 మృతి చెందాయి. నష్టపోయిన కనకయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని కౌన్సిలర్ పోచ వేణి సత్య, ఎల్లయ్య యాదవ్, స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకర డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

తెలంగాణ చౌక్, జూలై 11: ద్విచక్ర వాహనాలపై ప్రమాదకరమైన డ్రైవింగ్ చేసూ, విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్, కళాశాల మైదానంలో ద్విచక్ర వాహనంపై విన్యాసాలు చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు వివరించారు. ఎవరైనా ఇతరుల ప్రాణాలకు హాని కలిగే విధంగా ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, మద్యం తాగి, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్లు వాహనాల నడిపితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనదారులకు అవగాహన సదస్సు

చందుర్తి, జూలై 11: చందుర్తి మండలం మల్యాలలో గురువారం సాయంత్రం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు అతివేగంగా వాహనాలు నడుపవద్దని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్, జూలై 11: తంగళ్లపల్లి మండలంలో శుక్రవారం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. తంగళ్లపల్లిలోని రాజప్రపుల్లా రెడ్డి ఫంక్షన్ హాలులో పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. ఈనెల 1న కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయాల్సి ఉండగా, అధికార పార్టీ నేతల ఒత్తిడితో వాయిదా వేసినట్లు సమాచారం. ఈనెల 4న స్థానిక ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన విషయం తెలిసిందే. ఎంపీపీతోపాటు అధికంగా బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఉండటంతో, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

రైస్ మిల్లులో విజిలెన్స్ తనిఖీలు

ఎల్లారెడ్డిపేట, జూలై 11: తిమ్మాపూర్ శివారులోని శ్రీసాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును గురువారం స్టేట్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. అధికారులకు కావాల్సిన సమాచారం ఉంచుకోవాల్సిన అంశాలపై మిల్లు యజమానికి సూచనలు చేశారు. ఇక్కడ డీఎస్‌వో సురేశ్‌రెడ్డి, డీటీసీఎస్ నవీన్ కుమార్, తహసీల్దార్ రామచంద్రం, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ సంతోష్, ఎస్ఐ రమాకాంత్ తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

రుద్రంగి, జూలై 11: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని గురువారం రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు జనాభా పెరుగుదల సవాళ్లపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రుద్రంగి అధ్యక్షుడు, గోడికార్ హీరోజీ లయన్స్ క్లబ్ కోశాధికారి కొమురె శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు మంచె రాజేశం, కర్ణవత్తుల దేవేందర్, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

అభ్యర్థులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జూలై 11: కష్టపడి చదివి ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ భోజనశాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్, మున్సిపల్ సంయుక్తంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం అన్నపూర్ణ భోజనశాలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు శ్రద్ధతో చదివి, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. మున్సిపల్ ద్వారా గ్రంథాలయం నిర్వహణలో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ లావణ్య, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సబ్బని హరీశ్, తదితరులున్నారు.

అక్రమ దందా కొనసాగిస్తే చర్యలు తప్పవు

- జిల్లాలో 27మంది స్క్రాప్ వ్యాపారుల బైండోవర్

వ్యాపారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీస్ అధికారి

తెలంగాణ చౌక్, జూలై 11: జిల్లా పరిధిలో పాత ఇనుప సామగ్రి కొనే షాప్ యజమానులు స్క్రాప్ వ్యాపారం మాటున అక్రమ దందాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం జిల్లాలోని పాత ఇనుప సామగ్రి వ్యాపారం యజమానులకు ఆయా పరిధి పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల వ్యవధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్క్రాప్ వ్యాపారులు, ఊరూరా తిరిగి కొనే వ్యక్తులు 160 మందిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇందులో 27 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. చాలా వరకు దొంగతనం చేసిన వాహనాల విడి భాగాలు చేసి స్క్రాప్ యజమానులకు అమ్ముతున్నారని వివరించారు. వ్యాపారులు అమ్మడం, కొనుగోలు చేయడంలో భాగంగా ప్రతిరోజూ రిజిష్టర్, రసీదులు నిర్వహించాలని సూచించారు.

తల్లిదండ్రులను నిరక్ష్యం చేస్తే చర్యలు

- కమిషనర్ డిజేబుల్ వెల్ఫేర్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్ అండ్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ శ్రీమతి శైలజ

రాజన్న ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న అధికారి

వేములవాడ టౌన్, జూలై 11 : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి సీనియర్ సిటిజన్స్ మెయింటనెన్స్ యాక్ట్ ఉపయోగపడుతుందని కమిషనర్ డిజేబుల్ వెల్ఫేర్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ అధికారి శ్రీమతి శైలజ అన్నారు. గురువారం రాజన్నను దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. క్రిమినల్ కేసులను ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం ద్వారా ఎన్నో ఇబ్బందులను తప్పించినట్లయిందని అన్నారు. ఇక్కడ వెంట జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, తదితరులున్నారు. అంతకు ముందు ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ శైలజకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ మళ్లీ వాయిదా

ఎల్లారెడ్డిపేట, జూలై 11: ఇరవై రోజుల క్రితమే మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీని శుక్రవారం చేస్తున్నట్లు తహసీల్దారు రామచంద్రం బుధవారం ఓ ప్రకటనలో తెలుపగా అది కూడా వాయిదా పడింది. బుధవారం బీఆర్ఎస్ నాయకులు కొందరు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని వినతి పత్రం అందించారు. దీంతో శుక్రవారం పంపిణీ ఉంటుందని తహసీల్దార్ రామచంద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని చేసుకున్న తరుణంలో ఉన్నతాధికారులు పంపిణీని శనివారానికి వాయిదా వేయాలని చెప్పడం, తహసీల్దార్ సదరు సమాచారాన్ని లబ్ధిదారులకు చేరవేశారు. అధికారుల తీరుపై లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు.

రైల్వేలైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 11 : కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ సేకరణ, రైల్వేలైన్ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా జిల్లాలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఆర్డీవో రమేశ్, ఏడీ సర్వే శ్రీనివాస్, రైల్వే శాఖాధికారులు మూర్తి, జనార్దన్, ప్రసాద్, ట్రాన్స్‌కో ఈఈ హనుమంతు, డీఏవో భాస్కర్, ఆర్అండ్‌బీ, ఇతర శాఖల అధికారులున్నారు.

కేంద్రమంత్రి సంజయ్ జన్మదిన వేడుకలు

వేములవాడ : రాజన్న సన్నిధిలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న బీజేపీ నాయకులు

జిల్లాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. దవాఖానల్లో పండ్లు పంపిణీ చేయగా, పలుచోట్ల అన్నదానం చేశారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, రాజన్న ఆశీస్సులతో బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నామన్నారు.

-ఇల్లంతకుంట/రుద్రంగి/చందుర్తి/వేములవాడ, జూలై 11

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

బోయినపల్లి: జడ్పీ పాఠశాలలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

బోయినపల్లి, జూలై 11: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఉంటుందని జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం బోయినపల్లి జడ్పీ పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కూడా ఇంటి ఆవరణలో, ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలని సూచించారు. ఇక్కడ డీసీడీవో పద్మజ, హెచ్ఎం భూమయ్య, ఉపాధ్యాయులున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడ రూరల్, జూలై 11: మర్రిపల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇక్కడ మాల సంఘం సభ్యులున్నారు.

కేక్‌లు కట్‌చేసి.. స్వీట్లు పంచి

- ఘనంగా కొండూరి జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, జూలై 11: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. కొండూరి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని నాగంపేట, గోరంటాల సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామానుజ గౌడ్, నేతలు వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, గంధ్యాడపు రాజు, కమ్మరి రాజారాం, బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, అల్లె సత్యం, ఎడబోయిన రాజు, గడ్డి హరీశ్, పిట్ల శ్రీమతి, చెవుల మల్లేశం, వహీద్, పిట్ల బాబు, లింగంయాదవ్, ఎల్లాగౌడ్, శివయ్య, నర్సింగరావు, ధన్‌రాజ్, ఎగదండి స్వామి, మహేశ్, శేఖర్‌గౌడ్, సురేందర్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 11: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో కార్యాలయ ఆవరణలో పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఇక్కడ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకటనర్స